

యువకుడిని ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు



అవ్వా..పింఛన్ వస్తుందా..!

అడ్డగుట్టలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు

## మయూరికి ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 2: ఉస్మానియా యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డి. మయూరి డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ చంద్రిక పర్యవేక్షణలో 'ఎ స్టడీ ఆన్ గ్రీన్ హెచ్‌ఆర్ ప్రాక్టీసెస్ ఇన్ సెలెక్ట్ ఆర్గనైజేషన్స్'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనాగ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె రెండు రోజుల క్రితం జరిగిన 83వ ఓయూ స్నాతకోత్సవంలో అడోబ్ సీఈవో శంతను నారాయణ్ చేతుల మీదుగా పట్టాను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## ప్రొఫెసర్ కృష్ణారావు సేవలు చిరస్మరణీయం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 2: ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫీ విభాగం ప్రొఫెసర్, నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణారావు వర్సిటీకి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ప్రొఫెసర్ కృష్ణారావు ఇటీవల పదవీ విరమణ చేసిన సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆయనకు వీడ్కోలు సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఫిలాసఫీ విభాగం హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రీసర్చ్ సెంటర్ డైరెక్టర్, ఓఎస్డీ టు వైస్ చాన్స్‌లర్ తదితర బాధ్యతలు నిర్వర్తించి, ఎల్లప్పుడూ విద్యార్థులకు అందుబాటులో ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ మాజీ వైస్ చాన్స్‌లర్, అనురాగ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రామచంద్రం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

సికింద్రాబాద్,నవంబర్ 2: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆయుర్వేదిక్ డాక్టర్ వర్ధిని అన్నారు.గురువారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని ఆర్యసమాజ్‌లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు.ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు.ఈనెల 10న అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా సీతాఫల్‌మండిలోని వైదిక్ విద్యాలయ హైస్కూల్ లో అంతర్జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మిని,ఆర్యసమాజ్ సభ్యులు ప్రమోద్ ,జయరాజ్ ఆర్య,టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

### 5న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

సీతాఫల్‌మండి మేడిబావి ఆర్యసమాజ్‌లో ఈనెల 5న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని జయరాజ్‌ఆర్య తెలిపారు.ఉచిత ఆరోగ్య శిబిరం ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటుందన్నారు.



అడ్డగుట్టలో పద్మారావుకు హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు



పండ్ల వ్యాపారికి కరపత్రం అందజేస్తూ ప్రచారం చేస్తున్న పద్మారావు, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి

# బీఆర్ఎస్ వస్తేనే..మరింత అభివృద్ధి

- అడ్డగుట్టలో పద్మారావుకు స్థానికుల బ్రహ్మరథం
- తుకారాంగేట్ ఆర్‌యూబీని నిర్మించిన ఘనత బీఆర్ఎస్‌దే
- కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- ప్రచారయాత్రలో పద్మారావుగౌడ్



గెలిపించాలి: ప్రజలకు అభివాదం చేస్తున్న పద్మారావు

అడ్డగుట్ట/ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 2: కాగితాలకే పరిమితమైన ఎన్నో ప్రాజెక్టులను చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు మరింత ప్రయోజనకారిగా నిలుస్తామని చెప్పారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మితో కలిసి పద్మారావు అడ్డగుట్ట డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో గురువారం విస్తృతంగా పర్యటించారు. అడ్డగుట్ట ఏ సెక్షన్, శాస్త్రీనగర్, బీ సెక్షన్, వెంకట్‌నగర్, సాయినగర్, ఇందిరాలక్ష్మీనగర్, తుకారాంగేట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. అన్ని ప్రాంతాల్లో పద్మారావుగౌడ్‌కు స్థానికులు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ అడ్డగుట్ట రూపురేఖలు మార్చిన ఘనత తమదేనన్నారు. తుకారాంగేట్ ఆర్‌యూబీని తామే నిర్మించి, ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దన్న రాజేశ్‌గౌడ్, ఏఆర్ కృష్ణ, ప్రకాశ్, వెంకటేశ్వర్‌రావు, గోవిందన్, ప్రవీణ్, మనోజ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా అడ్డగుట్టలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న పద్మారావు



అన్నా..తమ్ముడిని గుర్తించుకో..!
డివిజన్‌లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న పద్మారావు



మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి రాజేశ్‌గౌడ్, పార్టీ శ్రేణులు



గిరిజన మహిళకు కారు గుర్తును చూపుతున్న పద్మారావు



అడ్డగుట్ట డివిజన్‌లోని ఓ ఇంట్లో స్థానికులతో సరదాగా సంభాషిస్తున్న పద్మారావు